September - 2026

సజ్జపంటలో క్షేత్ర దినోత్సవం

కేవీబీపురం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సజ్జపంట క్షేత్ర దినోత్సవాన్ని మండలంలోని రాయపేడు, వగత్తూరు గ్రామాలోని రైతులు ఘనంగా నిర్వహించారు. రాస్ కేవీకే కరకంబాడి, జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ న్యూఢిల్లీ వారి సహకారంతో సజ్జపంటలో సమగ్ర యాజమాన్యంపై ప్రదర్శన క్షేత్రాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య మాట్లాడుతూ ఏబీజీ 04 సజ్జరకం రైతుల వాడితే కంకి పొడవుగా వచ్చి అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. హెక్టార్‌కు కనీసం 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుందని తెలిపారు. అనంతరం ఎరువులు, కలుపు మందులు రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మురళీకృష్ణ, డాక్టర్ అనిల్‌కుమార్, ఆదర్శరైతులు, వ్యవసాయ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

తల మార్పిడి విధానంతో నాణ్యమైన దిగుబడులు

భాకరాపేట, సెప్టెంబరు 22(ఆంధ్రజ్యోతి): మేలైన రకాలతో తల మార్పిడి విధానం వల్ల మామిడిలో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేవాళ్లపల్లెలో తల మార్పిడి విధానం వలన కలిగే ప్రయోజనాలు, తల మార్పిడి(అంటు కట్టుకోవడం) చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది చంద్రబాబు, కిశోర్, రైతులు పాల్గొన్నారు.

23/09/2026 | TIRUPATI DISTRICT | Page : 6
: https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

మామిడి తోటల పునరుద్ధరణతో లాభాలు

రైతులకు అవగాహన కల్పిస్తున్న రాస్ సంస్థ శాస్త్రవేత్తలు

చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 22 (ఆంధ్రప్రభ) : మామిడి తోటల్లో తోటల పునరుద్ధరణ, తలమార్పిడి పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని కరకంబాడి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. కోకాకోలా ఇండియా ఫౌండేషన్, న్యూఢిల్లీ సహకారంతో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చిట్టేవాండ్లపల్లిలో మామిడి రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వయసు పైబడిన, దిగుబడి తగ్గిన మామిడి తోటల్లో తోటల పునరుద్ధరణ పద్ధతిని అనుసరించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చన్నారు. నాసిరకం, తక్కువ దిగుబడి, తక్కువ ఆదాయాన్నిచ్చే మామిడి రకాలను అధిక ఆదాయం వచ్చే రకాలుగా మార్చుకునేందుకు తలమార్పిడి పద్ధతి ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.చిట్టేవాండ్లపల్లికి చెందిన రైతు చెంగయ్య మామిడి తోటలో తోటల పునరుద్ధరణ, తలమార్పిడి పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించి, వాటి ప్రయోజనాలను శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమంలో కేవీకేశాస్త్రవేత్తసుధాకర్, రాస్ ప్రాజెక్టు సిబ్బంది చంద్రబాబు, కిషోర్, చిన్నగొట్టిగల్లు ప్రాంతానికి చెందిన మామిడి రైతులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

కేవీకేను సందర్శించిన ప్రకాశం జిల్లా రైతులు

తక్కువ నీటితో సాగుచేసే పంటలను ఎంచుకోవాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే పంట రకాలను ఎంచుకోవాలని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన రైతులు ఆ జిల్లా వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా బుధవారం రాస్ కేవీకేను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు శాస్త్రవేత్తలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సుస్థిరమైన లాభసాటి వ్యవసాయానికి అవసరమైన మట్టి పరీక్ష, భూసార ఆధారిత ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయం తదితర వాటిపై సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక శాస్త్రవేత్తలు దివ్య, సుధాకర్, రాముకుమార్, అనూష, సురేష్, దర్శి వ్యవసాయ సంచాలకులు రాధ, ప్రకాశం జిల్లాకు చెందిన వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

Date : 24/09/2026 EditionName : ANDHRA PRADESH(TIRUPATI) PageNo : 04

తిరుపతి - చిత్తూరు
వార్త

కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన ప్రకాశం జిల్లా రైతులు

రేణిగుంట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త: కరకంబాడిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ప్రకాశం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా దర్శి, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు మండలాలకు చెందిన 80 మంది రైతులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించారు.కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు నెలకొంటున్న నేపథ్యంలో రైతులు తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే పంటలు, రకాలను ఎంచుకోవాలని సూచించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వరి సాగు తప్పనిసరైతే స్వల్పకాలిక రకాలను ఎంచుకుని డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా విత్తే విధానాన్ని అవలంబించాలని తెలిపారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయం, నేల-నీటి సంరక్షణ పద్ధతులను పాటించడం ద్వారా స్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు.సేద్య శాస్త్రవేత్త డా. వి. దివ్య చిరుధాన్యాల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, వాటిలోని పోషక విలువలు, జీవనుసంపన్నత సాంకేతికతపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం రైతులు కృషి విజ్ఞాన కేంద్రంలోని ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించారు. వేరుశెనగ, వరి విత్తనోత్పత్తి, సోలార్ ఫెన్సింగ్, భూసార పరీక్షా కేంద్రం, వర్మీకంపోస్ట్, వివిధ రకాల నర్సరీలు, మామిడిలో అధిక సాంద్రత సాగు, కోళ్ల పెంపకం, అజోల్లా పెంపకం, డ్రమ్ సీడర్ విధానం, కూరగాయలు, పూల సాగు, గొర్రెల పెంపకం తదితర అంశాలను పరిశీలించారు. వ్యవసాయ డ్రోన్ ద్వారా పంటలకు మందుల పిచికారీ చేసే విధానాన్ని కూడా రైతులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు.కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. దివ్య, సుధాకర్, రాము కుమార్, అనూష, సురేశ్, దర్శి సహాయ వ్యవసాయ సంచాలకురాలు కె. రాధ, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

Farmers Trained on Sustainable Mango Cultivation Practices for Better Yields

DECCAN FREEDOM NEWS
Tirupati

A training programme on sustainable cultivation practices for achieving better mango yields was organised at RASS Seva Nilayam as part of the Unnathi Mango project. The programme is being implemented by Rashtriya Seva Samithi and RASS Krishi Vigyan Kendra with the support of Coca-Cola India Foundation, New Delhi.

RASS voluntary organisation General Secretary Dr. S. Venkataratnam, who attended as the chief guest, urged mango farmers to produce quality fruits free from chemical residues. He said producing safe and high-quality mangoes would help farmers secure better prices and facilitate exports to international markets. He advised farmers to follow scientific crop management practices and use biofertilisers and micronutrients as recommended by agricultural experts.

Senior Scientist Dr. Srinivasulu explained the activities already undertaken under the Unnathi Mango project and their impact on farmers. He said ageing mango orchards could be rejuvenated through integrated crop management, pruning and top-working techniques to improve productivity.

Horticulture Scientist P. S. Sudhakar explained that spraying a mixture of 10 grams of urea and five grams of micronutrient mixture per litre of water in pruned orchards could encourage faster new growth and early flowering. He also highlighted the importance of growing green manure crops as part of integrated nutrient management to improve soil health and obtain quality mango yields.

Extension Scientist Ram Kumar explained the activities being undertaken by the Krishi Vigyan Kendra, soil-test-based fertiliser management, precautions to be followed in horticultural crops during El Niño conditions and the use of agricultural drone technology.

As part of the programme, NPK biofertiliser mixture, neem oil and Mango Special micronutrient mixture were distributed to 100 mango farmers for use in demonstration fields.

Farmers from Ramachandrapuram, Vedurukuppam, Puttur, Vadamalapeta, Chinnagottigallu, Yerravaripalem, Chandragiri, Rompicherla and Penumur mandals participated in the programme along with project staff.

సాక్షి

కవీతులు, పాలకమండలి సభ్యులు, వేదపండితులు, అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

రసాయన రహిత మామిడితో ఆదాయం

రైతులకు ఇన్‌పుట్లు పంపిణీ చేస్తున్న పంపిణీ చేస్తున్న అతిథి, నిర్వాహకులు

తిరుపతి కల్చరల్: రైతులు రసాయన అవశేషాలు లేని, నాణ్యత కలిగిన మామిడి ఉత్పత్తులు పండించినప్పుడే మంచి గిట్టుబాటు ధరతో పాటు, ఎలాంటి ఆటంకాలు లేకుండా విదేశాలకు మామిడి ఉత్పత్తులు ఎగుమతి చేసి ఆదాయం పొందవచ్చని రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం తెలిపారు. రాస్, రాస్ కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో కోకాకోలా ఇండియా ఫౌండేషన్, న్యూఢిల్లీ వారి సహకారంతో గురువారం రాస్ సేవా నిలయంలో మామిడిలో సుస్థిర ఆదాయ మెలకువలపై రైతులకు శిక్షణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు సూచించిన ప్రకారం యాజమాన్య పద్ధతులు పాటించి, జీవన ఎరువులు, సూక్ష్మ పోషకాలు వాడాలని తెలిపారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతి మ్యాంగో ప్రాజెక్టులో భాగంగా ఇది వరకే చేపట్టిన వివిధ కార్యక్రమాలు, వాటి ప్రభావం గురించి వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త పీఎస్.సుధాకర్ మాట్లాడుతూ కొమ్మ కత్తిరింపులు చేసిన తోటలలో యూరియా 10 గ్రాములు, సూక్ష్మపోషకాల మిశ్రమం 5 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే త్వరగా కొత్త చిగురు పెరిగి పూత తొందరగా వస్తుందని తెలిపారు. జీవన ఎరువులైన అజోస్పైరిల్లం, ఫాస్ఫోబాక్టీరియా, పొటాషియం మొబిలైజింగ్ బాక్టీరియాల మిశ్రమాన్ని వినియోగించటం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. విస్తరణ శాస్త్రవేత్త రాముకుమార్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న భూసార పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం, ఉద్యాన పంటలలో ఎల్ నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన మెలకువలు, వ్యవసాయ డ్రోన్ సాంకేతికత గురించి వివరించారు. ఈ సందర్భంగా వంద మంది మామిడి రైతులకు ప్రదర్శనా క్షేత్రాల నిర్వహణ కోసం ఎన్పీకే జీవన ఎరువుల మిశ్రమం, కానుగ నూనె, సూక్ష్మ పోషకాల మిశ్రమం, మ్యాంగో స్పెషల్ పంపిణీ చేశారు.

25/09/2026 | Tirupati District | Page : 2
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు, రాస్ కేవీకే ప్రతినిధులు

విద్యార్థి దశ నుంచే వ్యక్తిగత శుభ్రత పాటించాలి

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. రాస్ కేవీకే ఆధ్వర్యంలో శనివారం స్థానిక కరకంబాడి జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో చెత్త తొలగించి, స్వచ్ఛత-పరిశుభ్రత నినాదాలతో స్వచ్ఛ భారత్ ప్రదర్శన నిర్వహించారు. శాస్త్రవేత్తలు రాముకుమార్, దివ్య, అనూష, ప్రియాంక, రాస్ బాలాజీ బాల వికాస్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 27/09/2026 EditionName : ANDHRA PRADESH(TIRUPATI)
PageNo : 04